క్లుప్తంగా

పాఠశాల తనిఖీ



తనిఖీలో డీఈఓ విజయేంద్రరావు

చిత్తూరు రూరల్: విద్యాబోధనలో మార్పు తీసుకురావాలని, ప్రభుత్వం ఆశయం మేరకు బోధన చేయాలని డీఈఓ విజయేంద్ర రావు అన్నారు. మండలంలోని తాళంబేడు జెడ్పీ పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. విద్యాసామర్థ్యాలపై ఆరా తీశారు.

ఉద్యమకారులను స్మరిద్దాం

చిత్తూరు కార్పొరేషన్: గ్రంథాలయాల స్థాపనకు కారణమైన ఉద్యమకారులను స్మరిద్దామని చిత్తూరు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన గ్రంథాలయాల ఉద్యమకారుల స్మరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్‌ఆర్ రంగనాథం, పాతూరి నాగభూషణం సేవలు కొనియాడారు. విశ్రాంత ఉద్యోగులు జనార్దన్, రవీంద్రారెడ్డి, సుబ్రమణ్యం, విజయ్‌కుమార్, వసంతకుమార్, మల్లేశ్వరయ్య, వరదరాజన్, వెంకటస్వామి, లక్ష్మిని గ్రంథాలయ కార్యదర్శి శర్మ సన్మానించారు.

ఇంటి పట్టాల పంపిణీ



పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

యాదమరి: మండలంలోని బోధగుట్టపల్లె పంచాయతీలోని కొలనాంపల్లె ఎస్సీ కాలనీలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి అర్హులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఇందులో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఇంటి పట్టాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు మొగిలిలో వై ఏపీ నీడ్స్ జగన్

బంగారుపాళెం: మండలంలోని మొగిలి గ్రామ సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంపై గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను గురించి ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు.

నూతన కార్యవర్గం

పూతలపట్టు: మండలంలోని యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప సమక్షంలో ఎన్నుకున్నారు. 2023–24 సంవత్సరానికి గాను, స్థానిక ఎమ్మార్సీలో గురువారం సోమశేఖరనాయుడు, రెహానాబేగం ఎన్నికల అధికారిగా వ్యవహరించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గిరిధర్ రెడ్డి, అధ్యక్షుడిగా చంద్ర, అసోసియేట్ అధ్యక్షులుగా వడివేలు, లలితకుమారి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి యోగేశ్వరనాయుడు, మహిళా కమిటీ కన్వీనర్ హేమలత, కళావతి, శ్రీలత ఎంపికయ్యారు.

ఎస్పీతో ట్రైనీ డీఎస్పీ

చిత్తూరు అర్బన్: జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ రిశాంత్‌రెడ్డిని గురువారం ట్రైనీ డీఎస్పీ పవన్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శిక్షణలో గుర్తించిన అంశాలపై వారు కాసేపు చర్చించారు.

కానిస్టేబుల్‌కు ప్రశంస

పెనుమూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రఘురామ్ తమిళనాడు పోలీసు శాఖ నుంచి గురువారం ప్రశంసపత్రం అందుకున్నారు. పలు కేసులు ఛేదించడంలో తమిళనాడు పోలీసులకు సహకారం అందించినందుకు గానూ ఈ ప్రశంసాపత్రాన్ని పోస్టు ద్వారా అందించారు. కోయంబత్తూరు రేంజ్ శాఖలో మెరుగైన పనితీరు కనబరిచిన వారికి ఏటా ప్రశంసాపత్రాలివ్వడం ఆనవాయితీ.

సంక్షేమ సారథిని గెలిపించుకుందాం

చిత్తూరు రూరల్: సంక్షేమ పథకాల సారథి జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు మండలం ముత్తుకూరు గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి జగనన్న పేద వర్గాలకు కుల, మతం, పార్టీ భేదాలు లేకుండా సంక్షేమ ఫలాలను అందిస్తున్నారని చెప్పారు. మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వస్తేనే ఈ పథకాలు దక్కుతాయంటూ ప్రజానీకం ముక్త కంఠంతో చెబుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. అంతకుముందు వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ చేసి, ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ త్యాగరాజులు, సర్పంచ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న అవసరం ఎంతో ఉంది

యాదమరి: రాష్ట్రానికి జగనన్న ఎంతో అవసరం ఉందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని 12 కమ్మపల్లె గ్రామంలో గురువారం సాయంత్రం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలనే కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యేతో కలిసి జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి ఎగుర వేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేష్, నాయకులు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.





యాదమరి: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి, చిత్తూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గాండ్లపల్లిలో ....

పూతలపట్టు: మండలంలోని గాండ్లపల్లిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ దేవిక, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలతో వైఎస్సార్‌సీపీ గెలుపు

ఐరాల: రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో జగనన్న గెలిపిస్తాయని మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలకల–2 సచివాలయంలో ఏపీకీ జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంత, మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ నాగరాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదలకు మేలు

బంగారుపాళెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో పేదలకు మేలు జరుగుతోందని ఎంపీపీ అమరావతి, పాల ఏకరి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుమార్‌రాజా అన్నారు. మండలంలోని జంబువారిపల్లె గ్రామ సచివాలయంలో గురువారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రభుత్వం ద్వారా అర్హులకు అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాలకు సంబంధించిన బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు మొగిలయ్య, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బంగారుపాళెం: జంబువారిపల్లెలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

గుడిపాల: ప్రజాసంక్షేమం కోసం జగనన్నను అందరూ ఆశీర్వదించాలని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి కోరారు. చిత్తపార సచివాలయం పరిధిలో గురువారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్, వైఎస్సార్‌సీపీ నాయకులు సాయిక్రిష్ణ, రజనీకాంత్, గుండుసాయి, శ్రీధర్‌రెడ్డి, రవియాదవ్, గోపి పాల్గొన్నారు.



ఐరాల: జెండా ఎగురవేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి



గుడిపాల: ప్రసంగిస్తున్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి



పూతలపట్టు: కరపత్రాలతో నాయకులు

సురక్షతో మెరుగైన వైద్య సేవలు



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మేయర్

చిత్తూరు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని షర్మన్ పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద, కమిషనర్ అరుణ పరిశీలించారు. వైద్య శిబిరంలోని కౌంటర్లను పరిశీలించి అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వారి ఆరోగ్య పరిస్థితిని, అందిన సేవలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్, మెప్మా స్టాల్స్‌ను సందర్శించారు. వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షల నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షన్ని షర్మిల, కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, ప్రజారోగ్యశాఖ అధికారి లోకేష, మెప్మా సీఎంఎం గోపి, వైద్యాధికారులు, నగరపాలక అధికారులు, వార్డు కార్యదర్శులు, వలంటీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య సేవలు వినియోగించుకోండి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత

ఐరాల: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని నెల్లిమందపల్లెలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో డాక్టర్ 80 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ జీవకళ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు



ఆయిల్‌బాల్స్ వేస్తున్న కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం పటిష్ట చర్యలు తీసుకోవాలని చిత్తూరు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అరుణ ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో నీటి సరఫరా, క్లోరినేషన్, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై కమిషనర్ గురువారం ఉదయం పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు చేశారు. పొన్నియమ్మ గుడి వీధిలో సరఫరా అవుతున్న నీటికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. నగరపాలక సంస్థ సరఫరా చేస్తున్న నీటికి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని, అమినిటీ కార్యదర్శులు రోజూ వార్డు పరిధిలో నీటి సరఫరాను పర్యవేక్షించడంతో పాటు, నీటిలో క్లోరిన్ శాతాన్ని పరీక్షించాలన్నారు. లీకేజీలు లేకుండా అరికట్టాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ టీఎల్ఎస్ఆర్ పంపింగ్ స్టేషన్, నీటి సరఫరాను తనిఖీ చేశారు. గ్లోరీ గార్డెన్ వద్ద నిల్వ చేరిన నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆస్పత్రుల వద్ద ఫాగింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ చెల్లముత్తు, ఎంఈ గోమతి, ఎంహెచ్‌ఓ లోకేష్, డీఈలు వెంకటప్రసాద్, రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నయ్య, ఏఈలు లోకేష్, రజని, రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

గొల్లపల్లెలో ఫ్యామిలీ డాక్టర్

తవణంపల్లె: మండలంలోని ఎ.గొల్లపల్లెలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యాధికారులు 75 మందికి వైద్య సేవలు అందించారు. గురువారం మండలంలోని ఎ.గొల్లపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

62 మందికి వైద్య సేవలు

గుడిపాల: మండలంలోని తుమ్మిందపాళెం గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శేషగిరి 62 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంచానికి పరిమితమైన రోగుల వద్దకు వెళ్లి వైద్యపరీక్షలు చేశారు. వైద్యసిబ్బంది విజయ, రాధిక, రాజేశ్వరి, నందిని, గౌరమ్మ, ఉషిత పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే

పూతలపట్టు: మండలంలోని బూసిపల్లిలో ఎంపీ నిధులతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే ఎంఎస్ బాబు గురువారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఎంపీ నిధులు రూ.6 లక్షలు వెచ్చించి వాటర్ ప్లాంట్‌ను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, నాయకులు జగదీశ్వర్ రెడ్డి, రాజారత్నంరెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జెడ్పీటీసీ దేవిక, సర్పంచు వసంతమ్మ, ఎంపీడీఓ గౌరి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న అధికారులు

బంగారుపాళెం: మండలంలోని గుంతూరు పంచాయతీ వరదప్పనాయుని చెరువులో మట్టి తరలింపును గురువారం నీటిపారుదల శాఖ అధికారులు అడ్డుకున్నారు. గ్రామ సమీపంలో 6 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు పనుల కోసం చెరువులో కాంట్రాక్టర్లు మట్టి తరలిస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఇరిగేషన్ ఎస్ఈ విజయకుమార్‌రెడ్డి, డీఈ నరసింహప్రసాద్ చెరువు వద్దకు చేరుకుని అడ్డుకున్నారు.

అయ్యప్పస్వామి పడిపూజ

గుడిపాల: మండలంలోని 197రామాపురంలో గురువారం రాత్రి అయ్యప్పభక్తులు ఘనంగా పడిపూజను ఘనంగా నిర్వహించారు. 18పడిమెట్లను తయారుచేసి, అయ్యప్పస్వామి చిత్రపటాలను ఉంచి, వైభవంగా పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు ప్రసాదాలతోపాటు అన్నదానం చేశారు.